ముచ్చట్లూ దొంగిలించాలని వస్తాడు కాని కొత్త పెళ్ళికొడుకు చిటపటల కోసం చిచ్చుబుడ్డీ కోసం రాడుకదా!

సత్యభామకి ఛాన్సిచ్చాడు కాని మదన గోపాలుడు తలుచుకుంటే నరకాసురుణ్ని కొట్టలేడా అంతా కృష్ణలీల లంటారు కొందరు. పెళ్ళాలతో ఎలా కాపరం చెయ్యాలో శ్రీకృష్ణుడు చెప్పినట్లు శ్రీరాముడు చెప్పలేడు కదా! మగాళ్ళు కాస్సేపు నిద్రపోయి ఆడాళ్ళని యుద్ధం చెయ్యమనాలి. ప్రతి ఇంట్లోనూ ఒక సత్యభామ వుంటుంది. వుండి తీరాలి. కొత్త అల్లుళ్ళు పెళ్ళికూతురితో ఆ అమ్మాయి ఫ్రెండ్స్‌తో కలిపి దీపాలు వెలిగిస్తూ గుసగుసలాడ వచ్చు. అందరూ టపాకాయల హడావిడిలో వున్నపుడు కొత్త పెళ్ళికూతుర్ని టాకిల్ చేసి 'కొసరి కొసరి నాతో సరసములాడక' అనిపించుకుంటూ 'ముద్దులు దొంగిలించాలి' — పండగల్లో ఓ వయసు అమ్మాయిలంతా ఒకలాగే కనపడే ప్రమాదం వుంది. చీకట్లో తొందర్లో ప్రమాదాల్లోకెల్ల ప్రమాదం వదినగార్ని ముద్దెట్టుకోడం. అచ్చు తప్పులు పుస్తకాల్లో సహిస్తారు కాని అత్తవారింట్లో సహించరు - వైస్‌వెర్సా. మరదళ్ళు బావగారి పర్సు మీద వాలిపోతారు కాని దమ్మిడీకి పనికిరారు- పరమాన్నంలో చింతపిక్కలు వేయడానికి తప్ప. నిజ జీవితంలో హీరో కాకపోయినా అత్తారింట్లో అటెండర్లాకాక అల్లుడు హీరోగా కనపడాలి. పెళ్ళికూతుళ్ళకి కమలహాసన్లూ సుమన్లూ జితేంద్రలూ అంటే యిష్టాలుంటాయి. అయినా వాటన్నిటినీ భరించి సర్దుకుపోవాలి. శ్రీదేవి సిల్కు-స్మితలతో పోల్చుకోకుండా పదహారు వేలమంది గోపికల్నూ వూహించుకోకుండా వున్న ఒక్క గోపిక లాటి పెళ్ళాన్నే- అదే ఊర్వశి అదే రంభ అని సర్దుకుపోవాలి మగాళ్ళు.

కొత్త అల్లుళ్ళు మావగారి బెడ్రూంలోకి వెళ్ళకూడదు. అలాగే మావగార్లు న్యూస్ పేపర్లు పట్టుకుని అమ్మాయి గదిలోకి రాజకీయాలు చర్చించేందుకు వెళ్ళరాదు. కొత్త అల్లుళ్ళు అత్తవారింట్లో అలవాటులేని చోట్ల తెలియకుండా తిరగకూడదు. చీకట్లో ఎవరేన్నా ఏం చేసినా ఏం జరిగినా పొరపాటనుకుంటారుగాని - అత్తగారి జోలికి వెళ్ళకూడదు - అంతకన్నా ముఖ్యం మావగార్ని ముద్దెట్టుకోకూడదు. చీరియో!

—పురాణం సీత

## మినీకథ

సిగరెట్ కోసం జేబులో చెయ్యిపెట్టాడు వామనరావు.

ఆ రోజు తీసుకున్న జీతం తగిలింది చేతికి.



# ఎదురుతిరిగినరాయి

అంబుజభూషణ్

లావణ్యని సినిమాకి తీసుకెళతానని చెప్పిన విషయం గుర్తొచ్చింది. వాచీ చూసుకున్నాడు ఏడయింది-అరె.

అంతలో రెండుచేతులు అతని కళ్ళు మూశాయి.

ఎవరూ జయా ?

ప్రక్కింటి పార్వతమ్మ పట్టుచీర కొంటే చూడాని కెళ్ళింది. ఆ చీరకున్న మూరలు. జరీనాణ్యత. అంచు వెడల్పు ఇవన్నీ చూడకుండా ఇంత త్వరగా వస్తుందా. తన చేతుల్తో ఆ చేతులు తడిమాడు.

సున్నగా ఉన్న వేళ్ళు. పొడుగ్గా నాజూగ్గా పెరిగిన గోళ్ళు-వెన్నముద్దల్లా మెత్తగా చేతులు. తన చేతుల్ని ముఖం మీదికి పోనిచ్చాడు. పూరీరేకుల్లా మృదువుగా తగిలింది ముఖం.

"హేయ్ లావణ్యా!" చటుక్కునచేతులు లాగేశాడు.

"నన్ను సినిమాకు తీసుకెళతానని.తిరిగ్గా పడుకొని ఆలోచిస్తున్నావా?"

"సారీ డియర్ మర్చిపోయాను."

"అవునూ కళ్ళు మూసింది నేనేనని ఎలా కనుక్కున్నావ్?"

"నువ్వని నాకు బాగా తెల్సు."

"ఏం నీ భార్య కాకూడదా?"

"అదా? బట్టలు ఉతికీ ఉతికీ దాని గోళ్ళన్నీ అరిగిపోయి అసహ్యంగా ఉంటాయి. అంట్లు రుద్దీరుద్దీ గీతలతో దాని చేతులు ఆకురాయిలా ఉంటాయి. వంటింట్లో ఆ పొగ. మసిలో మగ్గి దానిముఖం రాయిలా ఉంటుందిగాని నీకులా పువ్వులా ఉండదు".

"ఎవరన్నా చూస్తే బాగుండదు. వెళ్ళు లావణ్యా".

"మరి నా సినిమా."

"సెకండ్ షో కెళదాం"

"నీ భార్యకేం చెబుతావ్"

"అదోరాయి.తిరిగి అడగడంకూడానా?"

"మళ్ళి మర్చిపోవుగా."

"ప్రామిస్."

* * * * * *

ఒక పని మనిషిని మాట్లాడండి" అంది జయ

"ఆదేం నా జీతం ఇంటి ఖర్చులకే చాలటం లేదు. పనిమనిషెందుకూ దండగ అంటావ్‌గా."

"అన్నాను!"

కానీ. "బట్టలు పిండి అంట్లురుద్దే నా చేతులు చూడెలా అసహ్యంగా ఉన్నాయి"

"ఈ రోజు మీకు జీతం వచ్చిందికదూ?"

"ఊ"

"ఆ పొయ్యి గదిలో మసితో. పొగతో నా ముఖం రాయిలా వుంది గానీ పువ్వులా లేనేలేదు. అందుకే మాంచి స్నో. పౌడరూ పట్టండి.అలాగే గోళ్ళ రంగుకూడా?"

వామనరావు - తాను పెకైగరేసిన రాయి గిరగిరా తిరిగి తననెత్తినే వొచ్చి పడ్డట్టుగా విలవిలలాడేడు.